కర్నూలు | నంద్యాల

వార్త

9 ఏప్రిల్ 2026 గురువారం పేజీలు 4


# 10వ తరగతి పరీక్ష స్పాట్ వ్యాల్యూయేషన్ పర్యవేక్షించిన కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని యస్‌డిఆర్ స్కూలులో నిర్వహిస్తున్న 10వ తరతగి పరీక్షల స్పాట్ వాల్యూయేషన్‌ను బుదవారము కలెక్టరు రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భముగా వాల్యూయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబందిత అదికారులకు పలు సూచనలు చేశారు. వివిద జిల్లా నుండి మొత్తం 1.86489 మంది విద్యార్థుల సమదాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డిఈఓ జనార్ధనరెడ్డి కలెక్టరు నివేదిక వచ్చారు. ఈ నెల 6వ తేది నుండి 15వ తేది వరకు స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియి కొనసాగునుందన్నారు. ఈ వాల్యూయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు 440మంది స్పెషల్ అసిస్టెంట్‌లు ఎగాంజమినర్లు 220మంది స్పెషల్ అసిస్టెంట్‌లు పాల్గొంటున్నారని మొత్తం 14గదుల్లో సమాదాన పత్రాల మూల్యాంకణము జరుగుత్తోని డిఈఓ కెలెక్టరు నివేదిక ఇచ్చారు. సమదాన పత్రాల భద్రతకు అత్యంత ప్రదాన్యత ఇవ్వాలని కలెక్టరు అదేశించారు,.స్ట్రాంటు రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పట్ వాల్యూయేషన్‌కేంద్రాల వద్ద కూడా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కేంద్రాల్లో త్రాగునీరు లైటింగ్ తదితరమౌళిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా; లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాదికారి (డిఈఓ) ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకుసంబందించిన సమాదాన పత్రాల మూల్యాంకణములో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టరు స్పష్టము చేశారు.

# అవినీతిలో.. (ఎక్సైజ్) స్పెషల్...!





- స్టేషన్ లో మాముళ్ల గోల
- గంజాయి సాగు జోరుగా సాగుతోందా..? మత్తులో యువత..
- క్రైం రేటు లేదంటూ.. చేతులు దులుపుకున్న స్థానిక ఎక్సైజ్ శా ఖ
- మామూళ్ల (మత్తులో) జోగుతున్న అధికారి
- మహిళా కమిషన్ కు అవినీతి అధికారిపై మహిళా ఉద్యోగి ఫిర్యాదు.!
- ఆధారాలతో సహా బయటపెట్టేందుకు ఆమె సిద్ధం.!
- జిల్లా, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- రాష్ట్ర స్థాయి అధికారులే స్పందించాల్సి ఉంది

• వివరాలు 2లో

ఆ నియోజకవర్గంలో వైన్స్ వ్యాపారులు వణికిపోతున్నారా? లాటరీలో షాపులు దక్కాయ్.. మనమంతా లక్కీ భాస్కర్స్ అని మురిసిపోయిన వాళ్ళకు ఇప్పుడు తత్వం బోధపడుతోందా? ఎందుకొచ్చిన యాపారంరా.. నాయనా.. ఇది అంటూ ఎవరో ఒకరికి ఇచ్చేసి సైలెంట్ గా సైడై పోదామని అనుకుంటున్నారా? మద్యం వ్యాపారుల ఫ్రస్టేషను కారణం ఏంటి? వాళ్ళ లాభాలను అంతలా దోచేస్తున్నదెవరు?.. దేవుడు కరుణించినా.. పూజారి వరం ఇవ్వనట్టుగా తయారైందట ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో వైన్ షాపుల నిర్వహకుల పరిస్థితి. అదేంటయ్యా... వైన్స్ అంటే యమా రంజుగా ఉంటుంది కదా.. వ్యాపారం. పాపం వాళ్ళకంత కష్టం ఏమొచ్చిందని అంటే.. అంతా ఎక్సైజ్ శాఖ మహిమ అన్నది లోకల్ టాక్. అక్రమాలు, అడ్డగోలు దందాల సంగతి తర్వాత... కనీసం నిబంధనల ప్రకారం యాపారం చేసుకుందామన్నా... ఇక్కడి నాయకులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చేయనిచ్చేట్టు లేరంటూ ఘోల్లుమంటున్నారట

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** వైన్ షాపుల యజమానులు. మద్యం, గంజాయి, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన ఎక్సైజ్ శాఖకు అవినీతి చెదలు పట్టింది. రాష్ట్రప్రభుత్యం సెబ్ నుంచి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి తిరిగి ఎక్సైజ్ శాఖ ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందుకు విరుద్ధంగా వారి వ్యవహారాలు ఉన్నాయి. మేము మారం అన్నట్లుగా అధికారులు, సిబ్బంది అవినీతి ఊబిలో కూరుకుపోయి తిరిగి పాత పద్ధతులకు తెరలేపారు.

# లక్ష్యాల సాధనకు.. సమిష్టి కృషి అవసరం

- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనపై దృష్టి
- కేంద్ర పథకాల అమలుపై సమీక్ష సమావేశం
- చేనేత కార్మికుల ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక చర్చ

• వివరాలు 2లో



**కర్నూలు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాకారం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశాన్ని వికసిత దేశంగా తీర్చిదిద్దడం ప్రధాని లక్ష్యమని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా అభివృద్ధి చేసి దేశంలో అగ్రగామిగా నిలపడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిధుల వినియోగంలో గతంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల స్థానిక సంస్థలకు స్వయం నియంత్రణ పెరిగిందని తెలిపారు. కోడుమూరు ప్రాంత చేనేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, జి.ఐ ట్యాగ్ సాధనకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. మాస్టర్ వీవర్స్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు స్వయం సహాయక సమూహాల మాదిరిగా గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలని ప్రతిపాదించారు. చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు నిరంతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ అమలులో గతంలో జరిగిన లోపాలను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో కనెక్షన్ల పెరుగుదల ఆశించిన స్థాయిలో లేదని తెలిపారు. తాజా చర్యలతో నీటి వనరుల మ్యాపింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంపుతో రాష్ట్రానికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో సాంకేతికత వినియోగం ద్వారా పారదర్శకత పెరిగిందని, పని దినాలను 125 రోజులకు పెంచడం వల్ల గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. సౌరశక్తి వినియోగంపై అవగాహన పెంపు, ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం, ప్రజా సమస్యల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మానవ వనరులే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు పునాది అని చైర్మన్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ...

నంద్యాల జిల్లాగా విభజన తర్వాత కర్నూలు జిల్లా ప్రధానంగా వర్షాధార ప్రాంతంగా మారిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మొత్తం విస్తీర్ణంలో కేవలం 25 శాతం భూమికే సాగునీటి సౌకర్యం ఉండగా, మిగిలిన 75 శాతం భూమి పూర్తిగా వర్షంపై ఆధారపడి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పత్తి, వేరుశనగ, కంది, శనగ పంటలతో పాటు ఉద్యానవన పంటలలో ఉల్లి, టమోటా, మిరప, మామిడి, అరటి మరియు కూరగాయల..

## శానిటేషన్ పనులను పరిశీలించిన కమీషనర్



**నందికొట్కూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి తెల్లవారుజామున పలువీధులలో శానిటేషన్ పనులను పరిశీలించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతు స్తానికులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ,నిర్దేశించిన ప్రదేశంలోనే చెత్త చెదారాన్ని వేయాలని ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు సహాకరించాలని సూచించారు. అనంతరం దోమల నివారణకు ముందస్తుగా కొత్త04 పవర్ స్ప్రేలు ద్వారా పట్టణంలోని డ్రైనేజీలలో స్ప్రే చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే కాలనీలో ఎక్కడడైన బోర పంపులు మరమ్మత్తులు అవసరమైతి వెంటనే సరిచేయాలని, వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ ఏఈని కమీషనర్ ఆదేశించారు.

## పాత గొడవలే ప్రాణాంతకం..

: యువకుడు మృతి



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** కర్నూలు టౌన్‌లో పాత గొడవల నేపథ్యంలో జరిగిన ఘర్షణలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిర్లా గడ్డ ప్రాంతానికి చెందిన వై కిరణ్ కుమార్ బోయ (17), తండ్రి జగత్ గణేష్ (మృతుడు), తల్లి సుజాత కూలి పని చేస్తూ ముగ్గురు పిల్లలను చదివిస్తుంది. చిన్న కొడుకు అయినా కిరణ్ కుమార్ స్థానిక శ్రీ గాయత్రి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. గతంలో గణేష్ నిమజ్జన సమయంలో జరిగిన చిన్నపాటి గొడవలను మనసులో పెట్టుకుని ఇరువర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం అర్ధ రాత్రి కిరణ్ కుమార్ తన స్నేహితులు బడే సాబ్, వినయ్, రాజారెడ్డి తదితరులతో కలిసి కృష్ణా నగర్‌లోని ఇస్మాయిల్, అస్లాం ఇంటికి వెళ్లినట్లు సమాచారం.అక్కడ మాట్లాడుకుంటున్న సమయంలో మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ గొడవలో కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధి మహిళా కూలీ ఆకస్మిక మృతి

**చాగలమర్రి , ఏప్రిల్ 8 , ప్రభాతవార్త :** మండలం లోని మూదురాళ్ళపల్లె గ్రామంకు చెందిన ఓబులమ్మ(65) ఉపాధి పనులకు వెళ్తూ జీవనం సాగించేది. బుధవారం ఉపాధి పనులకు వెళ్ళి పని ముగించుకొని మోటర్ సైకిళ్లో ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా క్రింద పడింది. వెంటనే స్థానికులు 108 సహాయంతో వాహనంలో చాగలమర్రి లోని కేరళ ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.



## గ్యాస్ అక్రమ దందాపై.. కొరడా..!

103 కేసులు 115 సిలిండర్లు సీజ్.. వార్త కథనానికి.. స్పందన



**కర్నూలు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో గ్యాస్ బ్లాక్ మార్కెట్లో అమ్మడంపై సివిల్ సప్లై అధికారులు కొరడా జుపించారు జూలిపించారు బ్లాక్ మార్కెట్ జరుగుతున్న చేస్తున్న వారిని గుర్తించి ఆయా ప్రాంతాల్లో బుధవారం దాడులు నిర్వహించారు ఈ విషయంపై సోమవారం వార్తా దినపత్రిక ఒక కథనం ప్రచురించింది బ్లాక్ మార్కెట్లో గ్యాస్ అనే శీర్షిక వచ్చిన కథనంలో బ్లాక్ మార్కెట్ కారణంగా హోటలలో ధరలు పెంచేస్తున్నారని ప్రచురించింది ఈ విషయంపై స్పందించిన డి.ఎస్.ఒ రాజా రఘువీర్ తన సిబ్బందిని అప్రమత్తం చేశారు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి ఎక్కడ పౌరసరఫరాల అధికారులు తనిఖీలు దాడులు నిర్వహించారు ఈ దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన 115 సిలిండర్లను స్వాధీనం చేసుకొని 103 కేసులు నమోదు చేసిన అధికారులు. 5 ఏజెన్సీలపై కేసులు నమోదు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపిన డీఎస్ఓ రాజా రఘువీర్ వివరించారు. గ్యాస్ డెలివరీ బాయిలు అక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామన్న ఆయన హెచ్చరించారు. డొమెస్టిక్ గ్యాస్ ను కమర్షియల్ అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్ఓ రాజా రఘువీర్ ప్రకటించారు.

## వైభవంగా శ్రీ భీమరాయ స్వామి రథోత్సవ వేడుకలు

: భారీగా హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకున్న టిడిపి వైసిపి నేతలు ..

**పెద్దకడబూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలో జంట గ్రామాలుగా పేరుగాంచిన కంబలదిన్నె, జాలవాడి గ్రామాలు ఉమ్మడిగా జరుపుకునే శ్రీ భీమరాయ స్వామి రథోత్సవ వేడుకలు బుధవారం జాలవాడి గ్రామంలో వైభవంగా జరిగాయి వేడుకల సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి , శశిరేఖ విరుపాక్షి రెడ్డి ,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు తమ అభిమాన నాయకులకు టిడిపి , వైసిపి స్థానిక నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు రథోత్సవ వేడుకల సందర్భంగా జంట గ్రామాల ప్రజలు ఉదయం నుండి స్వామివారికి వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కురువ వెంకటేశులు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు టిడిపి సీనియర్ నాయకులు బోయ ముక్కన్న కంబగిరి కరెంట్ శీను రంగన్న వైసిపి నాయకులు కురువ ఆంజనేయ హుస్సేన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## చెత్త పలుకుల పై, ఆగ్రహించిన మహిళలు



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** కర్నూల్ టౌన్ మాంటేశ్వరి (ఇండస్) స్కూల్ సమీపంలో ఉన్న ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని ర్నాభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చెత్త పలుకు పై వైఎస్ఆర్సిపి నేతలు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళల మనోభావాలు దెబ్బతీసేలా, అసభ్య రీతిలో మహిళలను కించపరిచేలా, సభ్య సమాజం తలదించుకునేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రసారం చేసిన కథనాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.రాధాకృష్ణ ఖబడ్దార్, ఒళ్ళు దగ్గర పెట్టుకుని రాతలు రాయాలని హెచ్చరించారు. రాధాకృష్ణది జర్నలిజం కాదని, ముమ్మాటికి బ్రోకరిజం అని నినాదాలు చేశారు.అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలను, రాధాకృష్ణ చిత్రాలతో ఉన్న ప్లకార్డులకు మంటల్లో వేసి తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కల్లూరు మండల నాయకులు, వైయస్సార్సీపీ మాజీ కార్పొరేటర్లు, మహిళా నేతలు,అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆఖాకీకి.. కప్పం కామన్..!

: ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్లలో పంచాయితీలు వసూళ్లలో ఆ అధికారి బిజీ..?

: అక్రమ వ్యాపారానికి ఆ అధికారి అండ బాలిక అదృశ్యం పై ఫిర్యాదు..

: పట్టించుకోని అధికారి సైలెంట్ గా సెటిల్మెంట్లు.?

: నిత్యం బాధితులతో కళ కళలాడుతున్న పోలీసు స్టేషన్



**ఎమ్మిగనూరు / కర్నూలు సిటీ,ఏప్రిల్ 08 ప్రభాతవార్త :** "అక్కడ పోస్టింగ్ కోసం బాగా సమర్పించుకుంటారు. పోస్టింగ్ వచ్చాక తమకు సమర్పించుకునే వాళ్లకోసం వెతుకుతారు. తప్పో ఒప్పో అక్కడికి వెళ్లారా సీన్ సితారే.. అధికార పార్టీ చోటా నేతలను వెంట పెట్టుకుని వెళ్లితే క్షణాల్లోనే పని పూర్తి అవుతుందంటా..? సామాన్య ప్రజలకు మాత్రం చెప్పులు అరిగేలా తిరిగినా న్యాయం జరగదంటా.? కప్పం కడితే అక్కడ పనవుతుందంటా.. ఆ కథేంటో ఇప్పుడు చూద్దాం." జిల్లాలో కొందరు సిఐలు, ఎస్ఐల జీతం చాలడం లేదేమో.? అందుకే పంచాయితీలు చేస్తున్నారు.. వచ్చేవారిని బాధితులుగా కాకుండా.. కస్టమర్లుగా పలకరిస్తున్నారు. కాసులు రాలేలా ఉంటేనే పలకరిస్తున్నారు.. లేదంటే ఏదో ఒకటి చెప్పి పంపుతున్నాన్న విమర్శలున్నాయి. అవును అలాంటి సంఘటన ఎమ్మిగనూరు పోలీసు స్టేషన్ లో చోటుచేసుకుంది. ఓ బాధితుడు పదవ తరగతి పూర్తి చేసిన అమ్మాయి గత వారం రోజుల క్రితం ఒక అబ్బాయితో లేచి పోయిందని ఫిర్యాదు చేస్తే.. ఆ అధికారి మిస్సింగ్ కేసు కట్టి వదిలేయడం జరిగిందంట. ఆ రోజు నుంచి నేటి వరకు కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదంటా.? సార్ కప్పం అందలేకపోవడమేనా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అడిగితే.. అసభ్యకరమైన వాఖ్యల్లో మాట్లాడుతున్నాడంటా.? అమ్మాయి లేచిపోయిన బాధకంటే.. ఈ అధికారి మాటలే వారికి ఎక్కువ బాధని కలిగించినట్లు తెలిసింది. ఏసీబీకి దొరికినా.. ఎవరు ఆరోపణలు చేసినా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ అధికారి తీరు అస్సలు మారడం లేదు. జిల్లాలో పలు పోలీసు స్టేషన్లో పదే పదే అధికారులు ఏసీబీ వలకు చిక్కుతున్నా ఎమ్మిగనూరు పోలీసు స్టేషన్ అధికారిలో మార్పు రావట్లేదు. ఎమ్మిగనూరు పట్టణం పీఎస్ అక్రమాలకు నిలయంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్టేషన్ పై ఏసిబి అధికారులు కూడ నిఘా ఉంచి నట్టు సమాచారం. మాకేంటి అన్నదే అధికారికి ముఖ్యమా..?కలెక్షన్లో టాప్ రేంజ్లో ఉంటోంది ఈ స్టేషన్. ఇక్కడ పోస్టింగ్ కు కూడా అదే రేంజ్ డిమాండ్ ఉందట. అడిగినంత కొట్టడం.. పోస్టింగ్ పట్టడం.. అందినంత నొక్కడం ఇదే ఇక్కడి కాన్సెప్ట్. తప్పా ఒప్పా అన్నది ఇక్కడ అధికారికి అవసరం ఉండదంట. మాకేంటి అన్నదే ఆయనకు ముఖ్యమంటా. కేసు లేకుండా రాజీ.. ఆపై లంచాలకు డిమాండ్!ఈ స్టేషన్ పరిధిలో ఆ మధ్య చాలామంది బాలికలు లేచిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో అబ్బాయి వాళ్ల కొంత మొత్తం ఇప్పించి సెటిల్మెంట్ చేసి ఫోక్సో కేసులు కట్టకుండా వదిలేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇలాంటి కేసులు జరుగుతూనే ఉన్నాయి.. కానీ కప్పం మాత్రం కామన్ అనే చర్చ జోరుగా సాగుతోంది పట్టణంలో.

**ఏ ప్రభుత్వంలోనైనా ఈ స్టేషన్లో కప్పం కామన్..!**

ఈ పోలీస్ స్టేషన్లో అధికారి కమర్షియల్ వ్యవహారాలు శృతిమించాయన్ని అంటున్నారు. పంచాయితీలు చేయడం, ముడుపులు పుచ్చుకోవడం ఆయన అలవాటని అంటున్నారు. ఇదే కాదు.. స్టేషన్ పరిధిలో జరిగే అక్రమ వ్యాపారం, రవాణా లో స్టేషన్ ఫిక్స్ చేసిన రేట్లు కక్కాల్సిందే. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని కాకుండా ఏ ప్రభుత్వమైనా ఈ స్టేషన్లో కప్పం కామనైంది. జనాల్ని ఇలా పీల్చుకుతింటున్న అధికారి వ్యవహారంపై .. పోస్టింగ్లు ఇప్పించిన పెద్దలు ఎందుకు నోరు మెదపడం లేదో అందరికీ తెలిసిందే.

## బీజేపీతో భూమా రాజశేఖర్ రెడ్డికి.. సంబంధం లేదు

: నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు

**నంద్యాల ఏప్రిల్ 08 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన భూమా రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఇటీవల పార్టీ నాయకుడిపై బెదిరింపు ధోరణితో తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వం తీవ్రంగా స్పందించింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు మాట్లాడుతూ, భూమా రాజశేఖర్ రెడ్డి మండల నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని గతంలో కూడా పార్టీలో ఎటువంటి బాధ్యత లేకపోయినా, పార్టీ సమావేశాల్లో అనధికారికంగా పాల్గొని పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ అనుచితంగా ప్రవర్తించిన ఘటనలు పలుమార్లు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ విషయాలను ఇప్పటికే పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణను పదేపదే ఉల్లంఘిస్తూ, నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అసహనీయమని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయని అన్నారు. కావున భూమా రాజశేఖర్ రెడ్డి గారికి నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీలో ఎటువంటి బాధ్యత లేదని, ఆయన వ్యక్తిగతంగా చేసే వ్యాఖ్యలు లేదా చర్యలకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మీడియా ముఖంగా స్పష్టం చేస్తున్నామని అభిరుచి మదు తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అవినీతిలో..(ఎక్సైజ్) స్పెషల్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీంతో అక్రమ రవాణా, మద్యం తరలింపు జోరుగా సాగుతోందని ఈ మద్య ఎమ్మిగనూరులో జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగానికి భారీ గా పట్టుబడిన అక్రమ మద్యమే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు. స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోయి అక్రమార్కుల దందాలకు పచ్చజెండా ఊపారు. కొన్నిచోట్ల అధికారులను సైతం లెక్కచేయకుండా సిబ్బందే వసూళ్లకు పాల్పడుతుండడం గమనార్హం. దీంతో స్టేషన్లలో విభేదాలు నెలకొంటున్నాయి. గతంలో ఇదేవిధంగా స్టేషన్‌లో అక్రమ ఆర్జన పంపకాల విషయలో గొడవలు పడిన సిబ్బంది రచ్చకెక్కారు. అదేవిధంగా మద్యం దుకాణా దారుడి వద్ద లంచం తీసుకుంటూ ఎక్సైజ్ సిఐ ఏసీబీకి పట్టుబడ్డారు. ఇలా అనేక ఘటన లు చోటుచేసుకున్నాయి. తాజాగా మద్యం బెల్ట్‌షాపు ల నిర్వాహకుల వద్ద వాటాలు మాట్లాడుకున్న సిబ్బంది తనిఖీల సమయంలో వారికి ముందస్తు సమాచా రం ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అవినీతి పై సమాచారం ఇస్తున్నారని ముగ్గురు సిబ్బందిని బదిలీ చేయించిన తీరు రచ్చకెక్కింది. అవినీతికి పాల్పడేది మీరు.. బదిలీ మాకా..? అంటూ అధికారులపై ఓ మహిళ కానిస్టేబుల్ విరుచుకుపడింది. స్టేషన్ లో మాముళ్ల గోల..! ఇటీవలి జాతర సందర్భంగా కొంతమంది సిబ్బంది మాముళ్ల వసూళ్లకు సిద్ధపడ్డారు. ముఖ్యంగా మద్యం దుకాణాలు, బెల్టుషాపులు, కల్లు దుకాణాలు, అక్రమ వ్యాపారులు లక్ష్యంగా కొందరు బలవంతంగా వసూళ్ల పర్వానికి తెరతీశారు. ఒక్కొక్కరి దగ్గర వేల రూపాయలు తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారం గుట్టుగా నడిచిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం కాస్త ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారు జోక్యం చేసుకుని తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేసినట్లు సమాచారం. ఎక్కడచూసినా బెల్ట్ దుకాణాలే..!ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రభుత్వ దుకాణాల వద్ద మద్యం కొనుగోలు చేసిన కొందరు మొబైల్ విక్రయాలు చేస్తుండగా, మరికొందరు బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి వారి వద్ద వాటాలు తీసుకుంటున్న సిబ్బంది అధికారుల దాడుల విషయాన్ని చేరవేస్తున్నారు. అధికారులు చేసేదేమీ లేక అరకొరగా దొరికిన బాటిళ్ల చూపించి కేసును మమ అనిపిస్తున్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ కు భారీగా పట్టుబడిన ఇతర రాష్ట్రాల మద్యం..! మద్యం ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి నిల్వ ఉంచి వ్యాపారం చేయడం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎక్కువైంది. ఇటీవల ఎమ్మిగనూరు పట్టణంలో భారీగా మద్యం నిల్వలు జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం అధికారులకు పట్టుబడటం అందుకు నిదర్శనం. ఇతర రాష్ట్రాల నుంచి వివిధ వాహనాల్లో మద్యం వచ్చేస్తోంది. వాటిని గుట్టుగా అమ్ముతున్నారు. అలాగే తెలిసిన దాబాలలోనూ విక్రయిస్తున్నారు. అదేవిధంగా కంటైనర్లు, కార్లలో ఇతర రాష్ట్రాల మద్యం జోరుగా వస్తోంది. అక్రమ రవాణాదారులతో చేతులు కలిపిన కొందరు సిబ్బంది ఎక్కడెక్కడ తనిఖీలు చేయనున్నారో అక్రమార్కులకు ముందుగానే సమాచారాన్ని పంపిస్తున్నట్లు సమాచారం. సరుకు పక్కకు తప్పించిన తర్వాత వారి వద్ద భారీఎత్తున దండుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో మద్యం అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.అంతేకాకుండా ఎమ్మిగనూరు రూరల్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారి పై నమ్మకం లేకపోవడం పట్ల నేరుగా జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగానికి ఫిర్యాదు చేయడంతో భారీగా అక్రమ మద్యాన్ని పట్టుబడింది. ఇంత పెద్దమొత్తంలో అక్రమ వ్యాపారం పట్టుబడితే.. స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు ఉన్నట్లు.. ఆ శాఖ ఏం చేస్తుందని..? పలువురు ప్రశ్నిస్తున్నారు. కేవలం వసూళ్ల పైనే దృష్టి సారిస్తున్నారే తప్ప.. అక్రమార్కుల అక్రమ వ్యాపారం పై దృష్టి సారించడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ అధికారుల అవినీతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మహిళా కమిషన్ కు అవినీతి అధికారిపై మహిళా ఉద్యోగి ఫిర్యాదు..! ఎమ్మిగనూరు ఎక్సైజ్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ మహిళా ఉద్యోగిరాలుపై ఆ ఇద్దరు అధికారులు వేధింపులకు గురి చేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం మద్యం సేవించి మద్యం మత్తులో విధుల పేరుతో మహిళా ఉద్యోగిరాలను వేధింపులకు గురి చేస్తున్నాడనే విమర్శలున్నాయి. తనకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే కార్యలయం పని చేయిస్తూ.. తనకు గిట్టని వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బయట తనిఖీల పేరుతో తిప్పుతున్నారనే విమర్శలున్నాయి. ఆ అధికారిని ప్రశ్నించినందుకు ముగ్గురు సిబ్బందిని బదిలీ చేయించాడు అవినీతి అధికారి. దీంతో ఆ అధికారి వల్ల విసుగు చెందిన మహిళా ఉద్యోగిరాలు మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విచారణలో ఆధారాలతో సహా బయటపెట్టేందుకు కూడ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మహిళా స్వేచ్ఛ కు ఎక్సైజ్ శాఖలో ఆ ఇద్దరు అధికారులు సంకెళ్లు వేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా మహిళలకు భద్రత లేకుంటే.. మన సమాజంలో ఏలా బ్రతకాలి అని మహిళా సంఘాలు మండి పడుతున్నాయి. అధికారులు చెప్పినట్టు వింటే.. కుర్చీలో.. వినకపోతే బయటకు పంపుతారా..? అని మహిళా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. ఓ అధికారి పై అవినీతి ఆరోపణలపై జిల్లా ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికి ఈ కార్యాలయం నుంచి పంపలేకపోతున్నారంటే .. ఈ ఈ అవినీతి అధికారిపై ఎంత ఘాటు ప్రేమ చూపిస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు అంటున్నారు ప్రజలు. అంతే కాక ఇక్కడ ఆదాయం కూడ అధికారుల జేబులు నింపుతుండటంతో ఈ కార్యలయం వదలకుండా కుర్చీ లో ఫెవికల్ వేసుకుని మరి కూర్చున్నట్ల తెలుస్తుంది. వీరి వేధింపులు తాళలేక మహిళా ఉద్యోగులు ఆ ఇద్దరు ఏప్పుడు బదిలీ అవుతారా..? అని ఎదురు చూస్తున్నట్ల సమాచారం. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి ఈ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్యాల సాధనకు.. సమిష్టి కృషి అవసరం

**(మొదటి పేజీ తరువాయి ) :** సాగును విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే మల్లె వంటి పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. నీటి భద్రత భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, బిందు సేద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం 8,000 హెక్టార్లలో అమలులో ఉన్న బిందు సేద్యాన్ని వచ్చే ఏడాది 10,000 హెక్టార్లకు విస్తరించాలనే లక్ష్యాన్ని నిర్ణయించామన్నారు. వ్యవసాయంలో ఖర్చులను తగ్గించేందుకు డ్రోన్ల వినియోగం వంటి యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత ఏడాది ఉల్లి సాగులో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సుమారు ..117 కోట్ల పరిహారం చెల్లించిందన్నారు. జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా పంటల మార్పిడి విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. పాల ఉత్పత్తి పెంపు కోసం ఆడ దూడల సంఖ్యను పెంచే చర్యలు చేపడుతున్నామని, గత 9 నెలల్లో సుమారు 1,200 దూడలు జన్మించాయని తెలిపారు. మత్స్య రంగ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.'నీటి భద్రత – జలధార – జలహారతి కార్యక్రమం ద్వారా చెక్ డ్యామ్‌లు, చెరువులు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణకు 100 రోజుల కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. భూగర్భ జలాల స్థాయిని జిల్లాలో సగటు 6.6 మీటర్ల నుండి 4 మీటర్ల కంటే తక్కువకు తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఓర్వకల్ పరిశ్రమల నోడ్ ద్వారా ఇప్పటివరకు 38 ఒప్పందాలు కుదిరి, ..99,000 కోట్ల పెట్టుబడులు, 33,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. **ఆదోని ఎమ్మెల్యే డాక్టర్.పార్థసారథి మాట్లాడుతూ...** 20 సూత్రాల చైర్మన్ లంకా దినకరన్ గారు ఎంతో అనుభవజ్ఞులైన సీనియర్ నాయకుడని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో ఆయనకు ఉన్న లోతైన అవగాహన, పట్టు ప్రత్యేకంగా అభినందనీయమని అన్నారు. జిల్లాస్థాయిలోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా ఇటువంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని అధి కారులకు కూడా ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని సూచిం చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తే, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు.

## రాంకో సిమెంటు వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలి



**అవుకు రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** అవుకు మండలం నంద్యాల జిల్లా రాంకో సిమెంట్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సిమెంటు పరిశ్రమ వల్ల దుమ్ముధూళి వలన కాలుష్యవాయువుతో ప్రజల ప్రాణాలకు భవిష్యత్తులో ప్రమాదం ఉందని సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఈనెల 10న రైతులతో కలిసి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిఐ రమేష్‌బాబు అత్యుత్సాహంతో ఇక్కడ రైతులకు ఎలాంటి సమస్యలు లేవని రైతుల్లో విబేధాలున్నాయని అయోమయాన్ని కలుగచేస్తున్నారని ఎన్నడులేని విధంగా కొలిమిగుండ్ల మండలంలో పోలీస్ యాక్టు 30 అమలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు సంఘం నాయకులు సంచరించకూడదు, గుంపులుగా ఉండకూడదు, మీ మీద కేసులు పెడతాం అంటూ మండలంలోని రైతులకు, ప్రజా సంఘాల నాయకులకు నోటీసుల ద్వారా భయాభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు పోలీసులు చిత్తశుద్ధి కలిగి వుంటే ఆప్రాంతంలో ఫ్యాక్టరీ ద్వారా వెలువడే కాలుష్యం ద్వారా నష్టపోయినటువంటి రైతులను ఆదుకోండి అంటే కాని రైతులపై విషపుచూపుతో ధర్నా కప్పుటి ప్రేమ కనబరుస్తు మీరు ధర్నాలు చేయకూడదు, మీటింగ్‌లు పెట్టుకోకూడదు అలాగే కొందరు నాయకులు న్యాయ పోరాటం చేస్తున్న రైతులను అడ్డుకోవడం, రైతు సంఘం నాయకులను అడ్డుకుంటామని చాల సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి లేకుండా ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుంది. ఈన్యాయమైన రైతుల పోరాటానికి మద్దతుగా ఏప్రిల్ 10న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య వస్తున్నారని నంద్యాల జిల్లా అవుకు మండల సంఘం, రైతు సంఘం, కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణమద్దతు తెలుపుతున్నామన్నారు.అవుకు మండల రైతు సంఘం నాయకులు కె సుదర్శన్, జి లక్ష్మీనారాయణ, ఎం మద్దిలేటి, డి రామాంజనేయులు, ఎం చిన్న మద్దిలేటి, డి రమేష్, డి రామచంద్రుడు, అవుకు మండల ఏఐటియుసి నాయకులు ఆర్ మల్లిఖార్జున, బాల వుశేని, బండి వెంకటేశ్వర్లు అలాగే అవుకు సీపీఐ మండల నాయకులు చైతన్యకుమార్, పుల్లయ్య, నాగం ఆంజేయులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న మంత్రి బీసీ కొలిమిగుండ్లలో పర్యటన



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మండల టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి నంద్యాల రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కడప రవీంద్రారెడ్డి, మంత్రి బీసీ సతీమణి ఇందిరారెడ్డిని మహిళ అని చూడకుండా దుర్భాషలాడడం, విమర్శించడం తగదని టడీపీ మండల పార్టీ తరుపున ఖండించారు. అన ంతరం టీడీపీ నాయకుడు విఆర్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాంకో సిమెంటు ఫ్యాక్టరీ వద్ద 10 సీపీఐ పార్టీ వారు రైతుల తరుపున ప్యాక్టరీ ముట్టడిస్తామని ప్రచారం చేస్తున్న సందర్భంగా రైతులకు రెండవసారి నష్టపరిహారం చెల్లించిన రాంకో పరిశ్రమకు మండల టీడీపీ పార్టీ, రైతులందరు పరిశ్రమకు అండగా నిలుస్తామని పరిశ్రమ తరుపున వారికి అండగా నిలబడి పరిశ్రమను కాపాడుకుంటామని రైతులకు సమస్యలుంటే సామరస్యంగా చర్చించుకోవాలని పరిశ్రమలను బెదిరిస్తే మనరాష్ట్రానికి, మండలానికి పరిశ్రమలు రావని తెలియజేశారు. పరిశ్రమలు రాకపోతే మండలంలోని ప్రజలు ఉపాధి కోల్పోతారని సిపిఐ వారిని హెచ్చరించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11న మండలంలో రూ.11 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఈప్రారంభం వర్చువల్ విధానంతో 15 గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. మండల కేంద్రంలో ఓవర్‌హెడ్ ట్యాంకు, సీసీ రోడ్లు ప్రారంభిస్తారని తెలిపారు. ఈసమావేశానికి మండలంలోని అన్నిగ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. 5 వేల మందితో మండలంలో ర్యాలీ నిర్వహించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారని అనంతరం రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు అంబటి వివేకానందరెడ్డి, కామిని కృష్ణారంగారెడ్డి, జి నాగేశ్వర్‌రెడ్డి, గొంగటి ఉశేన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## శాంతిభద్రతల్లో భాగంగా మండలంలో పోలీస్ నిషేదాజ్ఞలు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ యాక్టు 30, సెక్షన్ 163, 144 సిఆర్‌పీసీ ప్రకారం నిషేదాజ్ఞలు అమలులో ఉన్నాయని సిఐ రమేష్‌బాబు తెలిపారు. ఈనేపథ్యంలో 10-04-2026న సీపీఐ నాయకులు, రైతు సంఘం వారు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ అవరణంలో ధర్నా నిర్వహిస్తున్నామని సోషల్ మీడియా ద్వారా కరపత్రాల దా వ్రారా ప్రచారం చేస్తున్నారు. కొలిమిగుండ్ల మండల పరిధిలో పోలీస్‌యాక్టు 30, సెక్షన్ 163, 144 సీఆర్‌పీసీ అమలులో ఉన్నందున ఈ కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని ఎటువంటి సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం పోలీస్‌యాక్టు అమలులో ఉన్న ప్రచారం శిక్షారకరమైన నేరంగా పరిగణిస్తామన్నారు. ప్రజలు,రాజకీయ కార్యకర్తలు,ఇతరులు ఏవరు గుంపులుగా ఉండరాదని కఠినంగా అదేశించడమైంది. అదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ర్యాలీలు, నిరసనలు చేయాలనుకునేవారు ఏమైన సమస్యలుంటే సంబంధిత అధికారులను సంప్రదించి చట్టబద్ధంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐ రమేష్ బాబు తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



**కొత్తపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సచివాలయ డిప్యూటి ఎంపీడీవో కెపిఆర్ శర్మ అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని గోకవరం గ్రామాన్ని అకస్మిక తనిఖీచేశారు. ఈతనికీల్లో పలు దస్త్రా_లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరు సకాలంలో విధులకు హాజరుకావాలని బయోమెట్రిక్ ప్రతిరోజు ఉదయం సాయం త్రం తప్పనిసరిగా వేయాలన్నారు. సచివాలయ సిబ్బంది పెండింగ్‌లో ఉన్న సర్వేలను సకాలంలో పూర్తిచేయాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యమందలింపులో.. భర్త మృతి..

**పాములపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మద్యం తాగి తరచు వేధిస్తున్నారని భార్య మందిలించిన క్రమంలో భర్త మృతిచెందిన సంఘటన పాములపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు పాములపాడు గ్రామానికి చెందిన దూదేకుల గోకారి (42) మద్యం తాగి కుటుంబ సభ్యలను తరచువేధించేవారని మంగళవారం కూడ మద్యం తాగి ముర్తుజాబిని కొట్టారు. తిరిగి భార్య భర్తను కర్రతీసుకొని మందలించే క్రమంలో కొట్టింది. పొరపాటున భర్త తలకు కర్రతాకడంతో రక్తగాయం అయి గోకారి మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఈఘటనపై మృతుని తల్లి పక్కీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో సుద్దల గంగశివుడు (28) అనే యువకుడు తన చిన్నాన కుమారుడు పెళ్లి సందర్భంగా బుధవారం ముహుర్తం కావడంతో పందిరివేసేందుకు టెంకాయ పట్టలు తెచ్చేందుకు టెంకాయ చెట్టు ఎక్కి టెంకాయ పట్టలు కొట్టె సమయం లో విద్యుత్ తీగలు తగిలి మృతిచెందినట్లు మృతుడి భార్య సుద్దల సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు తెలిపారు.

## గ్రామీణ సంచార వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రుద్రవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గ్రామీణ సంచార వైద్యాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి శ్రావణి అన్నారు. బుధవారం మండలంలోని కోటకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామీణ సంచార వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర ్భంగా వైద్యాధికారి శ్రావణి మాట్లాడుతూ గర్భిణిస్త్రీలకు, బాలింతలకు, షుగర్, బీపీ, రక్తపరీక్షలు పలురకాల రోగాలకు సంబంధించి 48 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వసుంధర, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది ఉన్నారు.

## రాజధాని పేరుతో కొందరు లాభపడాలని చూస్తున్నారు



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కర్నూల్ జిల్లా మీడియా ముసుగులో నీచ రాజకీయాలు చేస్తున్న ఎ బి ఎన్ న్యూస్ ఛానల్ మరియు ఆంధ్రజ్యోతి పత్రికపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి నాయకులు. కర్నూల్ జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు మరియు కర్నూల్ సమన్వయకర్త ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎ బి ఎన్ ఛానల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, అదిమూలపు సతీష్, ఆలూరు అబ్జర్వ్ రామచంద్ర రెడ్డి ఏబీఎన్ రాధాకృష్ణ వైసీపీ మహిళలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించారు. ఒక బాధ్యతాయుత మీడియా అధినేతగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన "మావిగాన్" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నందున, దాన్ని ఓర్వలేక ఎల్లో మీడియా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. అమరావతి రాజధాని పేరుతో కొందరు లాభపడాలని చూస్తున్నారని, ఏబీఎన్ రాధాకృష్ణ కూడా అదే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పచ్చ మీడియా పైశాచిక ఆనందానికి త్వరలోనే ముగింపు పలికే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలకు పచ్చ మీడియా క్షమాపణ చెప్పేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం



**కర్నూలు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** 31 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలుకర్నూలు నగర ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో సీజ్ చేసి, యజమానులు లేని పాత వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు పోలీసు శాఖ నిర్ణయిం చింది. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు విక్రాంత్ పాటిల్, ఆదేశాల మేరకు, సబ్ డివిజనల్ పోలీసు అధికారి జె. బాబూ ప్రసాద్ ఉత్తర్వుల మేరకు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మన్సూరుద్దిన్ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించనున్నారు. ఈ వేలం ఆంధ్రప్రదేశ్ పోలీసు చట్టం మరియు కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించ బడనుంది. ఈ బహిరంగ వేలం ఏప్రిల్ 14, 2026న ఉదయం 10 గంటల నుండి కొత్తపేటలోని కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో జరగనుంది. వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్, పాన్ కార్డు వంటి గుర్తింపు పత్రాలతో హాజరు కావాలి. వేలం పాటలో పాల్గొనే ముందు రూ.1000 డిపాజిట్ (ఇ ఎం డి) చెల్లించాలి. గెలుపొందిన వారు అదే రోజున పూర్తి మొత్తాన్ని చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్లాల్సి ఉంటుంది. వాహనాలను వేలం రోజు ఉదయం 9 గంటల నుండి పరిశీలించేందుకు అనుమతి కల్పించనున్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల ప్రజలు, వాహన యజమానులు వినియోగించుకోవాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మన్సూరుద్దిన్ తెలిపారు.

## పగిడ్యాల గ్రామ పంచాయతీకి తగ్గిన ఆదాయం



**పగిడ్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి ఉత్తర్వుల మేరకు పగిడ్యాల గ్రామ పంచాయతీ సంత మార్కెట్, బండిమెట్ట వేలంపాటలు డిప్యూటీ ఎంపీడీవో అబ్బుర్ రహీం ప్రత్యేక అధికారి డి మురళీధర్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించారు. సంత మార్కెట్ బండి మెట్ట వేలంపాటను తిమ్మయ్య రూ.77000లు పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరం సంత మార్కెట్ బండి మెట్ట వేలంపాట రూ.212000లు తిమ్మయ్య దక్కించుకోవడం జరిగింది. ఈ సంవత్సరం కూడా తిమ్మయ్య దక్కించుకోవడం విశేషం అయితే గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం గ్రామపంచాయతీ ఆదాయం 35000 తగ్గిందనీ పంచాయతీ కార్యదర్శి వీరన్న యాదవ్ తెలిపారు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.నెహ్రూ నగర్ లో పెరిగిన గ్రామపంచాయతీ ఆదాయం పగిడ్యాల, ఏప్రిల్ 8, ప్రభాత వార్త డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామపంచాయతీ బండి మెట్ట సంత మార్కెట్ వేలం పాటలు బుధవారం డిప్యూటీ ఎంపీడీవో అబ్బుర్ రహీం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఎం లక్ష్మి రత్నమ్మ వీరన్న యాదవ్ లు నిర్వహించారు. సొంత మార్కెట్ బండి మెట్ట వేలంపాటను రూ.11000లు నాడీ సిరిగిరి కర్రెన్న దక్కించుకున్నారు. గత సంవత్సరం గ్రామపంచాయతీ మార్కెట్ బంటిమిట్ట రూ.79000లు వేలంపాట జరిగింది. అయితే ఈ సంవత్సరం నిర్వహించిన బండి మెట్ట సంత మార్కెట్ వేలం పాట రూ.110000 సిరిగిరి కర్రెన్న దక్కించు కోవడంతో రూ. 31000లు గ్రామ పంచాయతీకి ఆదాయం పెరిగిందని పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ రత్నమ్మ తెలిపారు. టీఎస్ చంద్రశేఖర్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనికి తగిన వేతనం



**పగిడ్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఉపాధి కూలీలకు పనికి తగిన వేతనం ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురంలో బుధవారం ఉపాధి కూలీలతో ఎపిఒ మద్దిలేటి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపిడిఒ మాట్లాడుతూ వేసవిలో దృష్టిలో ఉంచుకొని ఉదయం 9 గంటల లోపు పనులు ముగించుకుని అదేవిధంగా సాయంత్రం 3 గంటలకు ఉపాధి పనులు చేసుకుని ఇంటికి చేరుకోవాలని చేశారు. ఉదయం సాయంత్రం రెండు దపాలు మాస్టర్ వేయాలన్నారు. రోజుకు 300లు వేతనం వచ్చే విధంగా పనిచేయాలన్నారు. వేసవిని దృష్టి నివుంచుకొని ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎంపిడిఒ సుమిత్ర మ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి టి ఏ లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఏ.బి.ఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసీపీ దాడి దుర్మార్గం



**ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఏ.బి.ఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసీపీ నాయకులు దాడి దుర్మార్గంమైన చర్యఅని సమతా సైనిక్ దళ్ రంగయ్య తీవ్రంగా ఖండించారు.రంగయ్య ఎమ్మిగనూరు కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వైసీపీ రౌడీ ముకల దాడులు ఏ బి.ఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడులు చేయడం సిగ్గు చేటు అని ఆయన మండిపడ్డారు. వీకెండ్ కామెంట్ బై ఆర్కే అనే వార్త కు మా మనోభావాలు దెబతిన్నాయని చెప్పి మీడియా పై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి అని, ఆయన మండిపడ్డారు.ఏమైనా తప్పు ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి.మీరు కూడా సాక్షి టీవీ, సాక్షి పేపర్ పెట్టుకొని మీడియా పై దాడి సిగ్గు చేటు,గత వైసీపీ పాలనలో మీడియా సంస్థల పై ఆంధ్రజ్యోతి, టీవీ5 పై అనేక వేధింపులకు పాల్పడిన నిజాలను నిర్భయంగా చూపిస్తు దాడులు చేస్తారా అని ఇలా అయితే ప్రజాస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్నదని ఆయన అన్నారు. రాము,నర్సింహా,శ్రీను,యల్లప్ప,పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ పై ఎంపీడీవోకు అంగన్వాడీల ఫిర్యాదు



**వెల్దుర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి రెండవ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ పై బుధవారం అంగన్వాడీ టీచర్లు ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అందుతున్న పోషకాహారాల పంపిణీకై మహిళా పోలీస్ ఓటిపి చెప్పాల్సి ఉంది. అయితే సదరు మహిళా పోలీస్ ను అంగన్వాడీ టీచర్లు పలుమార్లు ఫోన్ ద్వారా స్వయంగా వెళ్లి విన్నవించిన ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిందని దీంతో పోషకాహారాలను పంపిణీ చేయడంలో ఆలస్యం అవుతుందని వారు ఆవేదన చెందారు. ఓటిపి విషయమై అంగన్వాడీ టీచర్లందరూ వెల్దుర్తి 2 వ సచివాలయం వద్దకు వెళ్లి మహిళా పోలీస్ ను ప్రాధేయపడ్డారు. ఆమె వారి మాటలు వినకపోవడంతో అంగన్వాడి టీచర్లందరూ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డికి మహిళా పోలీస్ పై ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో స్పందించి మహిళా పోలీస్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. లేని పక్షంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా మన్నారు. అంగన్వాడి ల సంఘం మండల నాయకులు ఈదమ్మ,విజయకుమారి, సరస్వతి, రామలక్ష్మి, రేణుక, సమీనా తదితరులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదాతతో సమానం



**డోన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** రక్తదానం చేయడం ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అన్నారు బుధవారం సినీ యాక్టర్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని యువకులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని యువకులకు ముందుకు రావడం చాలా గర్వంగా ఉందని అన్నారు చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారికి రక్తదానం అవసరమనుకుంటే వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువకులకు పిలుపునిచ్చారు రక్తదానం చేసిన వారికి ప్రోత్సాహ సర్టిఫికెట్లను అందజేశారు అనంతరం పాత బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. హరి జగదీష్ ఫరూక్ వేణు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎ గ్రేడ్



**బనగానపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బనగానపల్లెలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఆడిట్ లో కళాశాలకు ఎ గ్రేడ్ లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. లలిత తెలిపారు. పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి హనుమంత రెడ్డి, ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ జి.సి. నాగ విజయ్ హాజరై కళాశాల కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనల ఆధారంగా కళాశాలకు ఎ గ్రేడ్‌ను ప్రదానం చేశారు. రాబోయే విద్యా సంవత్సరంలో నూతన భవనాలు, ఆధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్ గదులు, విస్తృత తరగతి గదులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. లలిత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. బడే సాహెబ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఈ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## ఏప్రిల్ 12న ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



**బనగానపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** పట్టణ శివారులో రవ్వల కొండపై ఉన్న ఏపీ మోడల్ స్కూల్, బనగానపల్లెలో ఆరవ తరగతి ప్రవేశాలకు గాను ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రామలక్ష్మి తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగు తుందని, అభ్యర్థులు తప్పనిసరిగా ఉదయం 9:30 గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాలకు గాను పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ లో చేరే బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## మీడియా కార్యాలయాలపై దాడి అప్రజాస్వామ్యం



**చాగలమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఏవైనా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేదానికి ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయేదానికి కానీ వాటి తప్పులను ప్రజలకు చూపించడానికి పనిచేస్తుంటే అలాంటి పత్రిక మీడియా సంస్థలపై కొంతమంది వైసిపి నాయకులు కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అప్రజా స్వామీకం అని నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ చల్ల నాగరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని చట్టసభల్లో ఆమోదం ముద్ర పొంది గజిత్తుతో రాజముద్ర తో ఆమోదం తెలిపిన సందర్భంలో ఈ విషయాన్ని జీర్ణించుకోలేక వారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని గత వైసీపీ ప్రభుత్వంలో లాగానే అరాచకాలు చేయాలని పత్రికలను అధికారు లను ప్రజలను బెదిరించుకోవాలి అనే ఆలోచనలో ఉన్నట్లున్నారు.ఇప్పుడు ఉన్నది తెలుగుదేశం ప్రభుత్వం నీలాంటి ఆలోచనలు ఆచరణకు కానివి చంద్రబాబు నాయకత్వంలో ఇలాంటి అరాచకా లను అణగదొక్కేలా చర్యలు తీసుకుంటారని ఇతవు పలికారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మంచి చేసేవారికి ఎనలేని గౌరవం



**చాగలమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మంచి చేసే వారికి సమాజంలో ఎనలేని గౌరవం,గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ,ఆసుపత్రి అభివృద్ధి మండలి చైర్మన్ వీరభద్రుడు పేర్కొన్నారు. స్థానిక పిహెచ్‌సిలో వైద్యులుగా సేవలందిస్తున్న ఇమ్రాన్ ఉన్నత చదువులకై వెళుతున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సభ బుధవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొదటి ప్రయత్నంలోనే పల్మనరి మెడిసిన్ (ఊపిరితిత్తుల)విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) సాధించడం హర్షనీయమన్నారు. ఆయన అంకితభావంతో, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని నింపి,ఆయన చూపిన శ్రద్ధ అందరికీ ఆదర్శప్రాయం అని పలువురు కొనియాడారు. అనంతరం డాక్టర్ ఇమ్రాన్‌ను ఎంపీపీ, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు సుల్తానా,మాజీ సర్పంచ్ గోవిందయ్య,మాజీ ఎంపీటీసీ ఇజాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,సిహెచ్‌ఓలు, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అజాది కా అఫర్ ద్వారా వినియోగదారులకు ఉచితంగా 4జీ సిమ్

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** బిఎస్ఎన్ఎల్ గత ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్ సవాలలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్రీడమ్ ప్లాన్ అఫర్‌ను వినియోగదారుల నుండి వస్తున్న అధిక డిమాండ్‌కు అనుగుణంగా ఫ్రీడమ్ ప్లాన్ అఫర్‌ను తిరిగి ప్రవేశపెట్టడం జరిగిందని ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగించడం జరిగిందని కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ తెలిపారు. ఈఫ్రీడమ్ ప్లాన్ ద్వారా అజాదికా ఆఫర్ ద్వారా వినియోగదారులకు ఉచితంగా 4 జీ సిమ్‌ను ఇస్తు కేవలం రూ.1/- రీచార్జ్ ద్వారా 30 రోజుల పాటు ప్రతిరోజు 2 జిబి డేటా అపరిమితమైన వాయిస్ కాల్స్, 100 ఎస్ఎంఎస్‌లు పొందవచ్చని ఈఅఫర్ కొత్తగా సిమ్ తీసుకున్నవారికి వర్తిస్తుందని తెలిపారు. వినియోగదారులు దగ్గరలో ఉన్న బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రం లేదా రిటైలర్స్‌ను సందర్శించి ఈ ఆఫర్‌ను పొందగలరని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ తెలిపారు.

# మండుటెండల్లో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల పనితీరు భేష్..!

**: తర్తూరు జాతరకు ఒకే రోజే లక్షకు పైగా పోటెత్తిన జనం**



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఆ గ్రామం చిన్నది..అక్కడ జరిగేది రాయల సీమలోనే అతి పెద్ద జాతర. ఈ జాతరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన్పటి నుండి నిత ్యం వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శనానికి వసు ్తంటారు. జూపాడుబంగ్లా మండలం లోని తర్తూరులో శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్స వాలు మార్చి 27 వ తేదిన ప్రారంభమై ఏప్రిల్ 4 వ తేదిన తీర్థావలితో ముగిసాయి. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసినప్పటికి జాతరలో ప్రతి రోజు జనంతో కిక్కిరిసి పోతుంది. తిరుణాల అంగరంగ వైభవంగా జరుగుతుంది. శ్రీ స్వామివారి రథోత్సవం నాడు సిఐలు, ఎస్ఐలతో పాటు 120 మంది పోలీసులు ఆత్మకూరు డిఎస్పి రాంజి నాయక్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం ముగిసిన మరుసటి రోజు నుండి అధికారులు 17 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలోకి వాహనాలు వెళ్లకుండ గ్రామ శివారులోనే రెండు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏరా ్పటు చేశారు. తర్తూరు జాతర చరిత్రలో ఎన్నడులేని విధంగా ఆదివారం సూమారు లక్ష మందికి పైగా జనం జాతరకు తరలివచ్చారు. ఓ వైపు ఎండ వేడిమి. మరో వైపు వేలాదిగా వాహనాలు రావడంతో పోలీసులు సమయ స్పూర్తితో వ్యవహరించి ట్రాఫిక్ నియంత్రించారు. జాతరలోకి వాహనాలను అనుమతించకపోవడంతో తిరుణాలలో ఎలాంటి తోపులాటలు, దొంగతనాలు జరిగేందుకు అవకాశం లేకుండా పోయింది. దేవాలయంలో క్యూలైన్ నిర్వాణ, జాతరలో నేరాల నియంత్రణతోపాటు, వివిఐపి సందర్శకులకు ఎలాంటి ఇబ ్బంది లేకుండా పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. జాతర



విస్తీర్ణం కిలోమీటరు వరకు విస్తరిచడంతో నిరంతరం పోలీసు గస్తీని అధికారులు ఏర్పాటు చేయడంతో జాతరలో ఎలాంటి నేరాలు జరగకుండా నిరోధించ గలుగుతున్నారు. ఏది ఏమైనప్పటికి చిన్న గ్రామంలో జరుగుతున్న అతిపెద్ద జాతరలో ఎక్కడ కూడా జనాని ఇబ ్బందులు లేకుండా రక్షణ కల్పిస్తున్న పోలీలను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# ఆంధ్రా విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**– బళ్లారి జిల్లా కలెక్టర్‌ను కోరిన ఏపీ కన్నడ టీచర్లు, నాయకులు**



**హొళగుంద, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ;** ఆంధ్ర సరిహద్దు గ్రామాల్లో కన్నడ మీడియం చదివిన విద్యార్థులకు కర్ణాటకలో విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించడం, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని హొళగుందకు చెందిన కన్నడ యువక సంఘం నాయకులు బుధవారం కర్ణాటకలోని బళ్లారి జిల్లా కలెక్టర్ నాగేంద్రప్రసాద్‌ను కోరారు. బుధవారం హొళగుంద ఎంఈఓ-2 కబీర్‌సాబ్, కన్నడ ఉపాధ్యాయులు శాంతవీరమూర్తి, దొడ్డబసవప్ప, నాగరాజుశెట్టి, రాందాస్, దోణి సిద్ధన్నగౌడ్, ఆనయకులు గవిసద్ధన్నగౌడ్, మంజునాథ్ తదితరులతో పాటు అనంతపురం జిల్లా కన్నడ టీచర్లు, కన్నడ సంఘం నాయకులతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో కన్నడ మీడియం చదివిన విదార్థులు కర్ణాటకలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఏపీలో 10వ తరగతి వరకు కన్నడ మీడియం చదివి ఉన్నత చదువులకు కర్ణాటకకు వెళ్తే అక్కడ వృత్తి పరమైన చదువుల్లో సీట్లు నిరాకరించడం, కాలేజీల్లో అధిక ఫీజులు, డొనేషన్ వసూలు చేయడం హాస్టల్‌లో సీట్లు, స్కాలర్‌షిప్‌లు అందడం లేదన్నారు. పై సమస్యల కారణంగా ఏపీలో కన్నడ చదువుకుంటున్న విద్యార్థులు వేరే మీడియాలకు మారుతున్నారన్నారు. కన్నడ పాఠశాలలు కూడా మూతపడుతున్నట్లు కలెక్టర్‌ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కన్నడ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ ఆలయ నిర్మాణానికి సాయం



**హొళగుంద, ఏప్రిల్ 8, ప్రభాతవార్త;** మండలంలోని చిన్నహ్యాట గ్రామంలో శ్రీ ఆదోని మహాయోగి లక్ష్మమ్మవ్వ దేవాలయ నిర్మాణానికి టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ బుధవారం రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈబీజీ గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆలయాల నిర్మాణా లకు, అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ సేవాభావం, ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొని ఆయన సేవాభావాన్ని అభినందించారు. చిన్నహ్యాట మాజీ ఎంపీటీసీ తాయన్న, యరప్ప పాల్గొన్నారు.

# రహదారి భద్రతను పెంపొందించడమే లక్ష్యం : ఎస్ఐ..

**: రోడ్ల మలుపుల వద్ద అడ్డంగా ఉన్న పొదలు, చెట్లు తొలగింపు..**



**కోసిగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** రహదారి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రమాదాలను నివారించేందుకు గాను ఎస్ఐ రమేష్‌రెడ్డి తన సిబ్బందితో రహదారి మలుపుల వద్ద అడ్డంగా ఉన ్న పొదలను, చెట్ల్లను తొలగించారు.. గత వారం రోజుల క్రితం జంపాపురం ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదానికి మలుపుల వద్ద నున్న పొదలు, చిన్నచిన ్న చెట్లే కారణం కావడంతో గమనించిన ఎస్ఐ రమేష్‌రెడ్డి తన సిబ్బందితో కలసి ప్రోక్లైనర్ సహాయంతో బుధవారం ఈ పనులను చేపట్టారు.. కోసిగి నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు, ఉప రహదారులలోని మలుపుల వద్ద గుంపులుగా పెరిగిన పొదలు, చెట్లు, ఇతర చెదారాలు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాలను గుర్తించి బ్లైండ్ కర్వ్ అంటే గమనించని మలుపులు, న్యారో రోడ్ల వద్ద ఇలాంటి సమస్య ఎక్కువగా ఉండడంతో ప్రయాణికుల భత్రతకు ముప్పుగా మారుతోందని ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.. దీంతో ఈలాంటి ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో రోడ్డు (విజిబిలిటి) పరి సరాలను మెరుగుపరచడం, రహదారి భద్రతను పెంపొందించడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.. ఇందుకు సంబందించి ప్రోక్లైనర్‌తో ప్రమాదకర మలుపుల వద్ద చిన్నచిన్న చెట్లు, పొదలు, అడ్డంకిగా ఉన్న మొక్కలను తొలగించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.. ఈలాంటి పనుల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాల నివా రణకు దోహదపడుతుందనా ్నరు.. అయితే ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించబడుతుందని, అవసరమైన ప్రదేశాలల్లో మరింత శుభ్రపరిచే పనులు చేపట్టి ప్రజల భద్రతను కాపాడుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు..

# శ్రీశ్రీశ్రీ సుంకులా పరమేశ్వరి దేవతా ప్రతిష్ట



**దేవనకొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార ;** మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో ఈనెల 20వ తేదీన శ్రీశ్రీశ్రీ సుంకులా పరమేశ్వరి దేవతా ప్రతిష్ట కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామపెద్దలు బుధవారం తెలిపారు. ఈనెల 19వ తేదీన ఉదయం మహాగణపతిపూజ, పణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20న అమ్మవారి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు.

**– అంతరాష్ట్ర గిరక పోటీలు :** పల్లెదొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సుంకులాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అంతరాష్ట్ర గిరక పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఇందులో గెలుపొందిన విజేత వృషభాలకు మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు, ఐదో బహుమతి రూ.8 వేలు, ఆరో బహుమతి రూ.5 వేలు, ఏడో బహుమతి రూ.3 వేలు, 8వ బహుమతి రూ.2 వేలు, 9వ బహుమతి రూ.1000 చొప్పున దాతలు అందజేస్తారన్నారు. పాల్గొనే జట్లకు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. ఎంట్రీఫీజు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7569925416, 9346540248, 9347743176, 9603045248 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# అభిమాన యువకుడిని సన్మానించిన ఎమ్మెల్సీ



**ఆదోనిటౌన్,ఏప్రిల్8, ప్రభాతవార్త;** హిమాలయాల పర్వతాలపై ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఫోటోను ప్రదర్శించి తన అభిమానాన్ని చాటుకున్న గొనెగండ్లకు చంఎదిన పోలకల్ రాజ్‌కుమార్‌ను బుధవారం ఎమ్మెల్సీ బీటీనాయుడు తన స్వగృహంలో ఘనంగా సన్మానించి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలు పడి ప్రాణాలు పణంగా పెట్టి హిమాలయ పర్వతాల మీద ఫోటో ప్రదర్శన చేసి చూపిన అభిమానం జీవితాంతం గుర్తుండిపోయేలా చేసిన యువకుడు పోలకల్ రాజ్ కుమార్ సాహసం ఎనలేనిదని పేర్కొన్నారు. యువత పట్టుదలతో దేన్నైనా సాధించగలుగుతామనే సంకేతాన్ని ఇస్తూ అభిమాన రూపంలో యువతకు రాజజకుమార్ స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్సీ బీటీ నాయుడు విద్యార్థికి ఆర్థిక సాయం చేశారు. బీటీ టీం సభ్యులు సక్రప్ప, వీరేష్, హుసేన్‌బాషా, గొనెగండ్ల, అభిమానులు వినోద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండంలో ముందుండాలి



**హాలహర్వి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త;** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుండాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయా లని ఆదేశించారు.ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం తదితర మౌలిక వసతులు గురించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ కూలీలు వలసలు వెళ్ల కుండా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయా లని కోరారు. వైస్ ఎంపీపీ నాగేష్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణి, పీఆర్ ఏఈ సోమన్న, వైద్యాధికారి తిమ్మన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్య, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీ అగ్రహారంలో వైభవంగా దుర్గాదేవి దేవర మహోత్సవం



**గోనెగండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీ.అగ్రహారం గ్రామలో దుర్గాదేవి దేవర మహోత్సవంను బుధవారం భక్తులు,గ్రామ పెద్దలు భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. దేవర సందర్భంగా దుర్గాదేవి అమ్మవారి దేవాలయాను ప్రత్యేక రంగులతో అలంకరించారు. విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ దేవర మహోత్సవంలో వేలాది సంఖ్యలో భక్తులు పాలొ ్గని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర ్వహించారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్దలతో మేళాతాళలతో దేవాలయంకు వెళ్లి బోనాలను సమర్పించారు.అంతకు ముందు తెల్లవారుజామున అమ్మవారికి పోతుబలి సమర్పించారు. ఈదేవర మహోత్సవంకు అగ్రహారం, బైలుప్పల, తెర్నెకల్లు, ఆస్పరి, గోనెగండ్ల గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్‌నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హజరయ్యారు. మండలంకు చెందిన పలు పార్టీల రాజకీయ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖంగా ఉండాలని కోరారు. మధ్యహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం దేవాలయాల దగ్గర భక్తులు చేపట్టారు.సాయంత్రం భజన కార్యక్రమం చేపట్టా రు. దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# బహిరంగంగా మందు సిగరెట్లు తాగితే కేసులు



**తుగ్గలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఎక్కడైన గాని బహిరంగ ప్రదేశాలలో మద్యపానం మరియు ధూమపానం చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తుగ్గలి ఎస్సై నరేష్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్ళు, దుకాణాల వద్ద ఎస్సై ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతు బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం వలన సామాన్య ప్రజల ఆరోగ్యానికి భంగం కలుగుతుందని, అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యాలయాల సమీపంలో సిగరెట్లు, బీడీలు, గుట్కా వంటి మత్తు పదార్థాలు అమ్మరాదని దుకాణాదారులను ఆదేశించారు. హోటళ్ళ, దుకాణాల వద్ద ఎదరైన దూమపానం చేస్తే దుకాణదారులే భాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. స్తానికులు అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని, నిభంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హెడ్‌కానిస్టేబుల్ జయన్న, హోంగార్డు రంగస్వామి పాల్గొన్నారు.

# వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మహిళా విద్యార్థినీలకు రక్షణ కల్పించలేని వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన నాయకులు నాగరాముడు, ఎర్రిస్వామి మాట్లాడుతు విద్యార్తినీల పర్యవేక్షణ పట్ల నిర్లక్ష్యం వహించిన పాఠశాల యజమాని వెంకట్రాముడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, సంఘటనపై న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని, దీనిపై డిఈఓ స్పందించక పోతే డిఈఓ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా బిజెపి ఆవిష్కరణ దినోత్సవం



**మిడుతూరు, ఏప్రిల్ 8, ప్రబాతవార్త :** మండల కేంద్రమైన మిడుతూరులో భారతీయ జనతా పార్టీ 47 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మధవ్ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా అభిరుచి మధు సూచనలతో పార్టీ జెండా ను అవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పి.రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం



**ఆస్పరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బినగేరి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీఆంజనేయ స్వామి రథోత్సవం అంగరంగా వైభవంగా శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయ నిర్వాహాకులు శ్రీనివాసనాయన, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామివారి ఆలయంలో రంగస్వామి, ఈశ్వరయ్య, స్వామివారికి గంగపూజ, అభిషేకం, పుష్పాలంకరణ, కలశస్థాపన, నవగ్రహ పూజలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తెల్లవారుజామున ప్రభోత్సవాన్ని లాగారు. సాయంత్రం ఆరు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథోత్సవం పై కూర్చోపెట్టి రథాన్ని స్తానిక ఆంజనేయస్వామి దేవాలయం నుండి తిక్కతాత ఆలయం వరకు లాగారు. రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య పరివేక్షణలో పోలీసు భంధోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి స్వామివారి పల్లకిసేవ, నందికోలు,సేవతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సేతువాహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మి, గ్రామ పెద్దలు శేషాద్రినాయుడు, నీళ్ళ వెంకటేష్, తలారి భీమన్న, సోమన్న, చిన్నరెడ్డి, శంకరయ్య, శ్రీనువాసులు, సీతన్న, తలారి సూరి, నాగరాజు, తిక్కయ్య, వీరేష్, ముక్కన్న, ధర్మ,మూర్తి, నల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఉప్పర్లపల్లి మాజీ సర్పంచ్, ఉప సర్పంచులకు సన్మానం



**తుగ్గలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామాంజనేయులు లకు ఘన సన్మానం చేశారు. ఇటీవల వారి పదవి కాలం ముగియడంతో గ్రామ ప్రజలు, నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి ఎస్టీ సెల్ నాయకుడు భీమా నాయక్, ప్రజ్ఞా స్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ కలిసి వారికి పలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. వారు పదవి కాలంలో మాజీ సర్పంచ్ గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. భవిషత్తులో కూడా ప్రజలకు సేవలు అంధించాలని ఆకాక్షించారు. గ్రామ పెద్దలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా లింగమయ్యస్వామి రతోత్సవం

**ఆస్పరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో వెలసిన శ్రీ లింగమయ్యస్వామి రథోత్సవాన్ని బుదవారం ఘనంగా నిర్వహించారు. పూజారులు ఉదయం స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించి గంగపూజ, పుష్పా భిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవం లాగారు.భక్తులకు అన్నదాన వితరణ చేశారు. మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, పురుషోత్తమరెడ్డి, లాయర్ మాధవ, కృష్ణ, చంద్రశేఖర్, నాగేంద్రరెడ్డి,న ముత్యాలరెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి జనగణన పై ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ప్రారంభం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన-2027 ప్రక్రియపై గురువారం నుంచి జనగణనకు ఎంపికైన ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ బుదవారం విలేకర్లకు తెలిపారు. జనాభా గణనన 2027 లో భాగంగా మొదటి విడతలో ఇండ్ల గణన జాబితా నమోదు కార్యక్రమం మే 1 తేది నుండి మే 30 వరకు కొనసాగుతుందన్నారు. మండలంలో 70 మంది ఎన్యూమరేటర్లు,12 సూపర్‌వైజర్లను ఎంపిక చేశామన్నారు. మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ఈ నెల 9 వ తేది నుండి 11 వతేది వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి సాంత్రం 5.30 గంటల వరకు శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొదటి బ్యాచ్‌లో 41 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఉంటుందన్నారు. జూపాడుబంగ్లా మండలం నుండి చార్జ్ సెన్సస్ అదికారిగా తహాశీల్ధార్, అడిషినల్ చార్జ్‌సెన్సస్ అదికారిగా ఎంపిడిఓ గోపిక ్రష్ణ, అసిస్టెంట్ చార్జ సెన్సస్ అదికారిగా డిప్యూటీ తహాశీల్ధార్ సత్యదీఫ్, టెక్నికల్ అసిస్టెంట్‌గా ఏఎస్ఓ హనుంతు లు ఉంటారని తహాశీల్ధార్ చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన గణకులు విధిగా హాజరు కావాలని తహాశీల్ధార్ కోరారు. ఈ శిక్షణలో పాల్గొనే సిబ్బందికి మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఇది వరకు శిక్షణ పొందిన ఫీల్డ్ ట్రైనర్సు సాజిద్, స్వామినాదజన్, మండల మాస్టర్ ట్రైనర్స) ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తారని డిప్యూటీ తహాశీల్ధార్ సత్యదీప్ తెలిపారు. ఈ నెల 18 వ తేది నుండి 21 వ తేది వరకు రెండ బ్యాచ్‌లో 42 మందికి గణకులకు శిక్షణా కార్యాక్రమం ఉంటుందన్నారు. జనగణనకు ఎంపికైన సిబ్బందికి ఇదివరకే మెసేజ్ లో పంపడం జరిగిందని ఏఎస్ఓ హనమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపిక ్రష్ణ, డిప్యూటీ తహాశీల్దార్ సత్యదీప్, ఏఎస్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని

**– బిల్లు రాష్ట్రపతి ఆమోదం చారిత్రక ఘట్టం**

**– టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి**



**గడివేముల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త;** ఒకే రాష్ట్రం ఒకే అమరావతి బిల్లుని రాష్ట్రపతి ఆమోదం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక ఘట్టమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత వైసీపీ పాలన ఐదు సంవత్సరాలుగా అమరావతిలో చెట్లు మొలపించి అమెజాన్ అడవిని చేసిన నీచమైన చరిత్ర వైసీపీ అని దుయ్యబట్టారు. బిల్లు ఆమోదంతో అమరావతిలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీకి అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయని ఘాటుగా స్పందించారు. అమరావతిని అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేఎన్నారు. రెండవ ప్లాన్‌గా మావిగన్ అనే పదాన్ని తీసుకుని వచ్చి మూడో ప్లాన్‌గా వై నాట్ 263 అని మతిభ్రమించి ప్రవరిస్తున్నారన్నారు. వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రైతులు మా నాయకుడి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నమ్మకంపై ఇచ్చారంటూ అది మా నాయకుడి ఫేస్‌వాల్యూ అని, స్వచ్ఛందంగా సెంటు భూమిని రైతులతో తీసుకోలేని జగన్ ఫేస్ వాల్యూ గురించి మాట్లాడడం విడ్డూరమని తెలిపారు. ఇది రైతుల విజయమని, రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటూ ఉంటే వైసీపీ పరాన్నజీవులతో విషం చిమ్మడం దుర్మార్గమన్నారు. జగన్ మావిగన్ అంటే ప్రజలు పారాగన్ అంటున్నారని ఎద్దేవా చేశారు.

# ఉపాధి హామీలో ముఖ హాజరుకు కఠిన పరీక్ష.. పాస్ కాని కూలీలు



**మద్దికెర, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ;** మండలంలో పని ఉన్నా ఫలితం లేకుండా పోతుందని పలువురు ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీలో నూతనంగా తీసుకొచ్చిన ముఖ హాజరు పరీక్ష కూలీలకు కఠిన పరీక్షగా మారింది. సాంకేతిక సమస్యతో యాప్ వర్క్ చేయకపోవడం మరియు మా యొక్క ముఖ హాజరులో మేము పాస్ కావడం లేదు. అలాంటప్పుడు ఈ పని మేము ఎందుకు చేయాలి ఈ కఠిన పరీక్ష మాకు వద్దు మేము ఎక్కడికైనా వలసలు వెళ్లి బ్రతుకుతామంటూ ఏపీఓ నర్సిరెడ్డి ముందు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

# పదవి అయిపోయినా ప్రజలకు సేవ..



**మద్దికెర, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ;** నేటి సమాజంలో కొందరికి పదవులు ఉన్నప్పటికీ ప్రజలకు సేవ చేయడానికి దూరంగా ఉంటారు. పదవి అయిపోయింది కదా అని ఆఫీసులు మొహం కూడా చూడరు. అయితే మద్దికెర మండలకేంద్రంలో న్యాసరి లక్ష్మీనారాయణ పలుమార్లు వార్డు మెంబర్‌గా గెలిచి పదవి ఉన్నతకాలం ప్రజలకు సేవ చేశారు. ప్రస్తుతం పదవి లేదు కదా నేనెందుకు ప్రజలకు సేవ చేయాలని అనుకోకుండా మండుటెండలో దాహం కోసం వచ్చిన ప్రజలను చూసి తన మనసు చలించి చలివేంద్రంలో నీరు పోయడానికి సిబ్బంది ఎవరూ లేకపోవడంతో తనే స్వయంగా చలివేంద్రంలో నీరు తీసుకుని ప్రజల దాహార్థి తీర్చాడు. ఇది చూసిన పలువురు ఆయనను ప్రశ్నించారు.

# సొదరదిన్నెలో వృదా అవుతున్న మంచినీరు

**: ఇక్కడ జలదారా, నిబందనలు గాలిలో : వారం రోజులుగా వృదాగా మంచినీరు**



**సొదిరదిన్నె(కోవెలకుంట్ల), ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా తాగు నీటి కోసం కలెక్టరు నేతృత్వంలో నిత్యము సమీక్షలు, తనికీలు జరుగుతు నీటి వృదా చేయకుండా ఒడిపి పట్టాలని ప్రజల తాగు నీటి కోసం అన్ని శాఖల అదికారులు సమన్వయముతో పని చేసి వేసవిల ప్రజల దాహార్తి తీర్యాలని కలెక్టరు అదేశాలు జారీ చేస్తున్న ఇక్కడ మాత్రమే అమె అదేశాలు బేఖాతరు చేస్తు మంచినీరు వృదా పోతున్న ఎవరు పట్టించుకోవడము లేదు, కోవెలకుంట్ల మండలంలోని సొదిరదిన్నె గ్రామంలో బార్ మామ్ స్వామి దర్గా ఎదురుగా వారం 10 రోజుల నుండి మంచి నీరు వృదాగా పారి పోతుంది. దీనిని అనునిత్యము అక్కడున్న ప్రజలు అదికారులు చూస్తున్నారు కాని ఎవరు వాటిని ఒడిసి పట్టడానికి ముందుకు రాలేదు. వేసవి నీటి వృదా చేయవద్దరని జిల్లా కలెక్లరు ఒక వైపు చెబుతున్నారు కాని ఇక్కడ గ్రౌండు వాటర్ పుస్కలంగా ఉండటముతో నీరు వృదాగా పోతున్నా అందరూ చూస్తున్నారు కాని ఎవరు పారి పోతున్న నీటికి అడ్డువేద్దామినే అలోచన ఎవరికి రావడము లేదు. మరి ఇక్కడున్న సచివాయల సిబ్బంది, పంచాయితీ సెక్రటరీ ఏమి చేస్తున్నారో అ దేవుడికి ఎరుకా దీనిపై కలెక్టరు మేడం అయిన చర్యలు తీసుకుని నీటి సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు పుస్తకాలు



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కోవెలకుంట్లపట్టణంలోని నిరుద్యోగ యువత పోటీ పరీక్షల్లో విజయం సాదించడానికి బనగానపల్లె మార్కెట్ యార్డు సెక్రటరీ కాటిరెడ్డి మల్లికార్జునరెడ్డి పుస్తకాలు అందించారని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతులశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదేశాల మేరకు కాటిరెడ్డి ఈ పుస్తకాలను నిరుద్యోగ యువతకు అందించారని చెప్పారు.

# ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తాం

**– జనసేన పార్టీ నాయకులు – భాస్కర్‌రెడ్డి కాలనీలో పారిశుద్ధ్య పనులు**



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ;** ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని భాస్కర్‌రెడ్డి కాలనీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారన్నారు. వెంటనే సంబంధిత అధితకరులు మాట్లాడి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టేలా జనసేన పార్టీ నాయకులు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులు శుభ్రం చేసే పనులు బుధవారం చేపట్టారు. పట్టణంలోని మున్సిపల్ వార్డుల్లో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని జన సైనికులు తెలిపారు.

# డ్రైనేజీ పూడికతీత పనులు ముమ్మరం..

**: పర్యవేక్షించిన గ్రామ ప్రత్యేక అధికారి వరప్రసాద్..**



**కోసిగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మేజరు పంచాయతీ కోసిగి గ్రామంలోని బీరప్ప గుడి స్మశాన వాటికకు వెళ్లే రహదారికి పక్కనే ఉన్న పెద్ద డ్రైనేజీ పూడికతో నిండి పోవడంతో ఆ ప్రాంతంలో రాత్రిళ్లు దోమలు, కంపుతో విలయ తాండవం చేసేది.. కాగా గమనించిన గ్రామ ప్రత్యేక అధికారి వెంటనే ఈ డ్రైనేజీలో పూడిక తీత పనులను ముమ్మరం చేసారు.. బుధవారం పంచాయతీ ఇంచార్జీ కార్యదర్శి రంగస్వామి ఆధ్వర్యంలో జేసిబితో పూడిక తీత పనులు చేపట్టడం జరిగింది.. ఈ పనులను నూతనంగా బాధ్యతలను స్వీకరించిన కోసిగి గ్రామ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ పర్యవేక్షించారు.. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనాథ్‌రెడ్డి, మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు తిమ్మరాజు, ప్రత్యేక అధికారి సిద్ధారుఢా కాలనీలో పర్యటించారు.. అక్కడ మంచినీరు తాగేందుకు సమస్యగా ఉన్నందున వెంటనే పరిష్కారించాలని కోరారు.. గ్రామంలో ఎక్కడైన మంచినీటి కొరత ఏర్పడితే వెంటనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోసిగి మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, పాల్గొన్నారు..

04 page 8_04 page 8.qxd 08-04-2026 PM 10:51 Page 1



# కౌమార దశ గర్భధారణపై.. అవగాహన

**: బాల్య వివాహాల నివారణకు పిలుపు**

**కర్నూలు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :**
కౌమార దశలో గర్భధారణను అరికట్టడం ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కౌమార దశ గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాలు మరియు అవగాహన లోపం కారణంగా తక్కువ వయసులో గర్భం దాల్చడం బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ సమస్యను అరికట్టేందుకు సమాజం లోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. లైంగిక అవగాహన లోపం, పేదరికం,



తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వంటి కారణాలు ఈ పరిస్థితికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాలను నిరోధించడం, బాలికల విద్యను ప్రోత్సహించడం, టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలను చైతన్యపరచడం అత్యవసరమన్నారు. అనుమానాస్పద బాల్య వివాహాలు లేదా ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, అలా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, డీఎంహెచ్ఓ డా.కామేశ్వర రావు, ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఉమ, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ డా.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య ఉద్యోగుల నిరసన

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ్యక్షులు ఎన్. బాలు నాయక్ ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులు బుధవారం ఉదయం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆస్పత్రి ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్. బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఉద్యోగుల వ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ రాష్ట్ర సంఘం దశలవారీ పోరాటాలకు పిలుపునిచ్చిందన్నారు. ప్రధాన డిమాండ్లు: 12వ పిఆర్సి కమిషన్ నియమించి 36 ఫిట్‌మెంట్ మంజూరు చేయాలి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి పెండింగ్‌లో ఉన్న డిఏలు మరియు సరెండర్ జీతాలు విడుదల చేయాలి ప్రభుత్వం




వెంటనే చొరవ తీసుకుని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, సుందర్రాజు, ఉరుకుందయ్య, బాలన్న, నూర్ అహ్మద్, పరశురాముడు, జమ్మన్న, సుశీలమ్మ, గీతా కళ్యాణి, జయలక్ష్మి, మంగమ్మ, నవీన్, వెంకటేశ్వర్లు, నరసింహులు, తేజ సూర్యకిరణ్ తదితర యూనియన్ నాయకులు, సభ్యులు మరియు వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధి కార్యాలయంలో.. షాడో నాయకుడు పై మరో నాయకుడు దాడి

**: 20 సెంటుల స్థలం వివాదం**

**ఆదోని క్రైమ్ ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**
ఆదోనిలోని ఒక ప్రజాప్రతినిధి కార్యాలయంలో అదే పార్టీకి చెందిన షాడో నాయకుడు, మరో మండల అధ్యక్షుడి మధ్య వాగ్వాదం మొదలై పిడుగుద్దుల దాకా వెళ్ళింది.ఈ గొడవ 20 సెంట్ల స్థలం వివాదం కారణంగా మొదలైంది.ప్రజాప్రతినిధి లేని సమయంలో ఈ ఘటన జరిగింది, ఇది పట్టణంలో మరియు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.ఒకే పార్టీకి చెందిన నాయకులు స్థల వివాదం కారణంగా ఇలా గొడవపడటం గమనార్హం.

## తాటి చెట్టు పై నుంచి కిందపడి వ్యక్తి మృతి

**ఆదోని క్రైమ్,ఏప్రిల్ 08, ప్రభాతవార్త :**



ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామానికి చెందిన హుస్సేన్(35) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు.జనవరి నుంచి మే నెల వరకు తాటి చెట్ల పొలాన్ని కవులకు తీసుకొని నాలుగు నెలలు తాటి ముంజలు వ్యాపారం చేస్తారు. ఈరోజు ప్రమాదవశాత్తు తాటి ముంజలు చెట్టు పై నుంచి కింద పడి ప్రాణాలు కోల్పోయాడు. మృత్యుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.ఈనెల 11న పెద్ద కుమార్తె పెళ్లి ఉందని, ఇంతలోనే ఇలా జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుకముకున్నాయి.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శ

**: పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**



**వెల్దుర్తి,ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**
కర్నూల్ శ్రీ చక్ర హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకున్న వెల్దుర్తి మండలం బింగిదొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ ను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం పరామర్శించారు. ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఆమె వైద్యశాలకు వెళ్లి ఆమెతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులతో ఆమె అన్నారు. మాజీ సర్పంచ్ భర్త గ్రామ వైకాపా నాయకులు జగన్మోహన్ రెడ్డితో వివరాలు తెలుసుకున్నారు.

## ఏబిఎన్ రాదాకృష్ణ క్షమాపణలు చెప్పాలి



**ఆలూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:**
ఏబిఎన్ రాదాకృష్ణ మీడియా ముసుగులో మహిళలను కించపరిచేలా, వైసిపి నాయకుల మనోబావాలు దెబ్బతినేలా మాట్లాడిన ఎబిఎన్ రాధాకృష్ణ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర సర్కిల్ నందు ప్లేకార్డులు పట్టుకొని ఆంధ్రజ్యోతి, ఎబిఎన్ చానల్ కు వ్యతిరేకంగా నినాధాలు చేశారు. వైసిపి అధినేత వై.సి.పి. అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాధించిన మావిగన్ రాజధానికి వస్తున్న ప్రజా మద్దతు చూచి ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఎల్లో మీడియా తప్పుడు రాతలు రాస్తున్నదని మహిళల ఆగ్రహం చవిచూడక ముందే రాధాకృష్ణ వెంటను క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, కొట్టాల రాజు, వార్డ మెంబర్ వరుణ్, జిల్లా నాయకులు అరికేర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణలో.. గ్రాడ్యుయేషన్ డే..!

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు స్థానిక నారాయణ పాఠశాలలో క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాషా ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో పిపి2 మరియు 5 వ తరగతి పూర్తి చేసుకుని ముందు తరగతులకు వెళ్ళుటకు విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లు అందచేసి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని అభినందించారు. విద్యార్థులు తర్వాత తరగతులు ఉత్సాహంగా వెళ్లి వాటి గురించి తెలుసుకోవాలని పదాల గురించి





అక్షరాల గురించి వాఖ్యాల గురించి మరియు విలువలు గురించి అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి విద్యాసంస్థలు సమాజానికి మంచి పౌరులను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ జాకీర్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, సౌజన్య డీన్ గిరి ప్రసాద్ కో ఆర్డినేటర్ ప్రియాంక, జైబ పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని ప్రలోభపెడితే పోలీసులకు పిర్యాదు చేయండి

**నంద్యాల,ఏప్రిల్ 8,ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర వ్యాప్తంగా కోర్టులో ఉద్యోగుల విడదుల చేయగా వాటిని ఇప్పిస్తామని ఎవరైన ప్రలోభపెడితే నమ్మవద్దని అలాంటా వారిపై పోలీసులకు పిర్యాదు చేయాలిని జిల్లా తెలుగు దేశం పార్టి ప్రదానకార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ చెప్పారు. బుదవారము పార్టి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మా తండ్రి యన్‌యండి పరూక్ అదేశాల మేరకు ఇక్కడ పత్రాకా ప్రతినిదులతో మాట్లాడుతున్నామని నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించడమే ద్యేయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 96 నూతన కోర్టులను మంజూరు చేశారని చెప్పారు,. అందులో బాగంగా నంద్యాల జిల్లాకు 4 కోర్టులు కేటాయించడము జరిగిందన్నారు. ఈ కోర్టుల నిర్వహణ కోసం రాష్ట్ర



వ్యాప్తంగా 1734 పోస్టులను ప్రభుత్వం విడుదల చేసిందని అ ఉద్యోగాల భర్తి ప్రక్రియ పూర్తిగామెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వ నియమనిబందనల మరియు రోస్టర్ విదానము అనుసరించి అత్యంత పారదర్శికంగా జరుగుతందన్నారు. ఈ ఉద్యోగల పేరుతో కొందరు మద్యవర్థులు లేదా దళారులు అమాయక యువతను మోసం చేసే అవకాశము ఉందన్నారు.మా తండ్రి మంత్రి ఫరూక్ పేరు గాని నా పేరు(ఫిరోజ్) ,ఫయాజ్ లేదా మాకుటుంబ సభ్యులపేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మకం మాతో దిగిన పోటోలను చూపించి ఉద్యోగాలు ఇప్పిస్తామిన నమ్మబలికితే ప్రలోబాలకు గురికావద్దని ఫిరోజ్ చెప్పారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడిన లేద ఉద్యోగాల పేరుతో డబ్బులుడిమాండు చేసిన వెంటనే పోలీసులకు పిర్యాదుల చేయాలని అయన కోరారు. తప్పుడు మార్గాల్లో ఉద్యోగాలు వస్తాయని అశపడి నిరుద్యోగులు తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు.

# ఎమ్మెల్యే పై 50లక్షల లంచం ఆరోపణల పై.. విచారణ జరపాలి

**: నూర్ అహ్మద్ డిమాండ్..**

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**
ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధిపై వచ్చిన 50లక్షల రూపాయల లంచం ఆరోపణలపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు వెలికితీయాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. ఈ వివాదం మరింత ముదిరితే రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన హెచ్చరించారు. పరిస్థితి అదుపు తప్పకముందే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి సొంత స్థలం సమీపంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతుల విషయం లో ఎమ్మెల్యే యాభై లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారని టిడిపి నాయకుడు సాదీ గుజిరి రౌఫ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సాదీ రౌఫ్ మరియు ఎమ్మెల్యే పార్థసారధి ఇద్దరికీ లై డిటెక్టర్ పరీక్షలు నిర్వహించి నిజమైన నిందితుడిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రాత్మక ఆదోని షాహీ జామియా మసీదు




నిర్వహణలో జరుగుతున్న ఆలస్యాలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మసీదు బైలాస్ ప్రకారం ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని కోరారు. ప్రస్తుత ముతవల్లి సాదీ రౌఫ్ పదవీకాలం ముగిసి ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడం విచారకరమని తెలిపారు. సాదీ రౌఫ్ మరియు వక్ఫ్ బోర్డు పరస్పరం చర్చించి కేసులను వెనక్కి తీసుకుని త్వరితగతిన ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## శాంతమ్మ మృతి బాధాకరం

**: మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**డోన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**
డోన్ మండల పరిధిలోని ఉంగరాని గుండ్ల గ్రామ సర్పంచ్ చిన్న మద్ది అమ్మ శాంతమ్మ మృతి బాధాకరమని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు బుధవారం శాంతమ్మ మృతి చెందాలని సమాచారం అందుకున్న ఆమె గ్రామానికి చేరుకొని శాంతమ్మకు నివాళులర్పించారు శాంతమ్మ 2004లో మొట్టమొదటిసారిగా తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు శాంతమ్మ వారి కుటుంబం చాలా సంతోషం వ్యక్తం చేస్తూ తన వెంటే ఉంటూ విజయాలకు కృషి చేశారని పేర్కొన్నారు శాంతమ్మ మృతి చెందిందంటే నమ్మలేకపోతున్నామని బాధపడ్డారు శాంతమ్మ కుమారుడు చిన్న మద్దికి ధైర్యం చెప్పి వెళ్లిపోయారు

## వైసీపీపై అవమానకర, దూషణాత్మక వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు



**కర్నూల్ అర్బన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు సమర్పించారు. ఏప్రిల్ 4, 2026న ప్రసారమైన "వీకెండ్ కామెంట్ బై ఆర్కే" కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరియు వైఎస్సార్‌సీపీపై అవమానకర, దూషణాత్మక వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేసిన వేమూరి రాధాకృష్ణతో పాటు యాంకర్, ఎడిటర్, మేనేజ్‌మెంట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆ వీడియోలను అన్ని డిజిటల్ వేదికల నుంచి తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**: ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి**

**వెల్దుర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



భూగర్భ జలాలను పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో అధ్యక్షతన బుధవారం జలధార జల హారతి కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 100 రోజుల కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు, పంట కుంటలు,కాలువల పూడికతీత, సూక్ష్మ సేద్యం, డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు. రైతులను సాగునీటి సంఘాలను భాగస్వాములను చేస్తూ నిర్వహిస్తున్నామన్నారు. నీటి భద్రతను లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మునయ్య, ఏపీఓ లక్ష్మన్న, ఇరిగేషన్ అధికారులు, ఈసీ పృథ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ మేటిల్లు తదితరులు పాల్గొన్నారు

# ఆరడుగుల అజానుభావుడు.. అలుపెరుగనిపోరాటయోధుడు

**కర్నూలు ఏప్రిల్, 8 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఆరడుగుల అజానుభావుడు, మేరునగధీరుడు, అలుపెరుగని పోరాటయోధుడు. అజాతశత్రువు, శ్వేతవర్ణవస్త్రదరితుడు, సిద్ధాంత శ్రష్ఠ అధ్యంతం మొక్కవోణీ ధీరోదాత్తుడు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి. అట్టడుగు వర్గాలకు నేనున్నాని అండగా నిలిచిన అభయస్తుడు. భూమిలేని వ్యవసాయ కూలీలకు అండగా, భూభకాసురాలకు వ్యతిరేకంగా పోరాడి వందల ఎకరాలను పంపిణి చేసిన విప్లవకారుడు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఎడారికానున్నదని సాగునీరు కావాలని ఈ ప్రాంతంలో పలుప్రాజెక్టులు చెప్పట్టాలని ప్రజలను కదలించిన పోరాటయోధుడు. ఆయనే పోరాటాలే తన ఊపిరిగా, శ్వాసగా చివరి వరకు బతికి అదే సరైన మార్గమని, ఎర్రజెండానే పేదలకు అండ అని భోదించిన చదువుల రామయ్య వందేళ్ల జయంతి ఉత్సవాలను భరతకమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ )ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నారు . కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం లోని మారెళ్ల అనే గ్రామంలో చదువుల హనుమన్న,చదువుల నాగమ్మ దంపతులకు ముగ్గురి సంతానంలో ఏకైక కుమారుడుగా చివరి వాడుగా చదువుల రామయ్య జన్మించారు.చివవరివరకు అయన చదువుల రామయ్య గానే పేర్గాంచారు.అయన పుట్టుకతోనే మారెళ్ల ఖిమరో మాస్కో ఖిగ పిలిచేవారు . అయన ధోన్ పట్టణంలో హైస్కూల్ విద్య నభ్యశించారు. అనంతరం ఓల్డ్ ఇంటర్మీడియట్ విద్య నభ్యశించటం కోసం గుంటూరు వెళ్లారు. అక్కడ విద్యనభ్యసిస్తూ కమ్యూనిస్ట్ ఉద్యమం వైపు ఆకర్శి తులయ్యారు.పెత్తందారి దౌర్జన్యాలకు, పెట్టుబడి దారుల దోపిడీకి వ్యతిరేకంగా,కులవివక్షలకు వ్యతిరేకంగా దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాలకు రామయ్య ఆకర్శితులయ్యారు. చదువుతున్న చదువుకు స్వస్తిచెప్పి ఉద్యమలే ఊపిరిగా కమ్యూనిజానికి తనజీవితాన్ని అంకితం చేసిన మహనీయులు చదువుల రామయ్య. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీ చీలిక అనంతరం పత్తికొండ తాలూకా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన చరిత్ర రామయ్యది. పత్తికొండ కమ్యూనిస్టులకు పెట్టనికోటగా నిర్మితమైంది. ఇక్కడ నుండి కమ్యూనిస్టులు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన చరిత్ర వారి సొంతం. ఇక్కడ కమ్యూనిస్ట్ ల ప్రాబల్యం విస్తరించటంలో రామయ్య పాత్ర విడదీయలేనిది. ఎంతో మంది యువతను ఉద్యమాల వైపు ఆకర్శించి నాయకులను తీర్చిదిద్దారు. సిపిఐ తో పాటు పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన, కార్మిక, ఉపాధ్యాయ సంఘాల విస్తరణలో అయన కీలకపాత్ర పోసించారు. మరీ ముఖ్యంగా అనేక భూపోరాటలకు నాయకత్వం వహించారు. అనేకమంది భూమిలేని వ్యవసాయకూలీలకు భూమిని పంచి భూమికి హక్కుదారులుగా, రైతులుగా మార్చటంలో ఆయనది కీలక భూమిక. జీవరాలమాల తాండ,రోళ్లపాడు తాండ అటవీ భూములు, ఆలూరు తాలూకాలోని మొలగవల్లి గ్రామంలో భూస్వాముల నుండి 1100 వందల ఎకరాలు భూమిలేని నిరుపేదలకు పంపిణి చేయటంలో ఆయనది, సహచరులది అత్యంత సహసోపేతం.అంతేకాకుండా బొమ్మనపల్లి, తిరునాంపల్లి గ్రామాలలలో వందలాది మిగులు భూములు పంచిన పేదలపక్షపాతిగా నిలిచారు.అంతేకాక ఇల్లులేని పేదలకు ప్రభుత్వ భూములను, పోరంబోకు భూములలో ఎర్రజెండాను



పాతి మరీ పంచారు. గుడిసెలు వేయించి, పక్క ఇల్లు నిర్మింపచేసిన ఘనత చదువుల రామయ్యది.జిల్లా వ్యాప్తంగా అయన పేరిట "చదువుల రామయ్య కాలనీ " నిర్మితమవటం గమనార్హం. ఇప్పటికి కోడుమూరు, పత్తికొండ, గోనెగండ్ల, కర్నూలు, రాంపల్లి తదితర గ్రామాల్లో అయన పేరిట కాలనీ చూడవచ్చు.జిల్లా కార్యదర్శి స్వామిరెడ్డి అనంతరం రామయ్య ఆ బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను విస్తరింపచేయటానికి అయన అహర్నిశలు శ్రమించారు. పార్టీని నిర్మిస్తూనే, పార్టీకి శత్రువుల నుండి నష్టం వాటిల్లినప్పుడు అయన కఠినంగా నిర్ణయాలు తీసుకొనేవారని పార్టీ వర్గాల ద్వారా సమాచారం. అయన పైకి అజాత శత్రువుగా, స్నేహశీలిగా పేరు గడించిన, పార్టీ నాయకులను , కార్యకర్తల ను హత్యలు, దాడులు చేసినప్పుడు నిర్ణయాలు కఠినంగా తీసుకొని అంతే ధీటుగా చర్యలు ఉండాలని పార్టిక్యాడరును ఆదేశించేవారట." కంటికి కన్ను " "పంటికి పన్ను "అనే తనదైన సిద్ధాంతాన్ని అమలు చేసేవారట. అందుకు పార్టీలో ప్రత్యేకంగా మిలిటెంట్ దళాన్నీ నడిపారని ప్రచారం ఉంది. అయన నిర్ణయాలను పార్టీలోని కొంతమంది నేతలు విభేదించేవారని భోగట్ట. అయినా,అయన నిర్ణయాల పట్ల వెనుతిరిగే వారుకాదని పార్టీ వర్గాలు ఇప్పటికి అయన దైర్యసాహసాల గురించి చెబుతుంటాయి. ఆ నిర్ణయాలతోనే పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపేవని పార్టీ వర్గాలు ఇప్పటికి చెప్పుకుంటాయి. ఇలాంటి గొప్ప నేత జీవితం అధ్యంతం పార్టీకే అంకితం చేసారు.1926 జనవరి 22 న జన్మించిన రామయ్య వంద శతజయంతి ఉత్సవాలు ఈనెల 9 న పత్తికొండ పట్టణంలోని కూరగాయల మార్కెటయార్డ్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. భారకమ్యూనిస్ట్ పార్టీ (సి. పి. ఐ)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకుల తోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకానున్నట్లు సమాచారం.